https://vijayamdaily.com
విజయం
పేజీలు : 7
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం / సెప్టెంబర్ 19 / 2022
https://vijayamdaily.com



# అంబరాన్నంటిన సంబురం



జబర్ధస్ ఫేమ్ హైపర్ అది పంచులే పంచులు.. కడుపుబ్బ నవ్వించిన కమిడియన్లు.. అద్భుతమైన జాతీయ గీతాలతో అలరించిన సింగర్ సింహ టీమ్.. ఆటపాటలతో సందడి చేసిన యువత.. ఊర్రూతలూగించే పాటలతో డ్యాన్స్‌లు చేసిన జనం.. ఆ ఊపులో డ్యాన్స్ చేసిన కలెక్టర్, సీపీ.. ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియం ఆటపాటలతో దద్దరిల్లింది. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన ఖమ్మం సంబురం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది..

- సర్ధార్ పటేల్ స్టేడియంలో ఘనంగా 'ఖమ్మం సంబరాలు'
- నవ్వుల వర్షం కురిపించిన జబర్ధస్ పేమ్ హైపర్ అది టీమ్
- పాటలతో అలరించిన సింహ టీమ్
- డ్యాన్స్ చేసిన సీపీ, కలెక్టర్
- అకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన ఎమ్మెల్యే సండ్ర, కలెక్టర్, సీపీ దంపతులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 18(విజయంన్యూస్):** జబర్ధస్ ఫేమ్ హైపర్ అది పంచులే పంచులు.. కడుపుబ్బ నవ్వించిన కమిడియన్లు.. అద్భుతమైన జాతీయ గీతాలతో అలరించిన సింగర్ సింహ టీమ్.. ఆటపాటలతో సందడి చేసిన యువత.. ఊర్రూతలూగించే పాటలతో డ్యాన్స్ లు చేసిన జనం.. ఆ ఊపులో డ్యాన్స్ చేసిన కలెక్టర్, సీపీ.. ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియం ఆటపాటలతో దద్దరిల్లింది. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన ఖమ్మం సంబురం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.. సుమారు 4గంటల పాటు జరిగిన కార్యక్రమాన్ని వేలాది

- మిగతా 2లో





## ఖమ్మం నగర అభివృద్దే
# నా లక్ష్యం

- హైదరాబాద్ తరహాలో తయారు చేయడం కోసమే తపన
- నగరం అభివృద్ధి చెందితే అన్ని రంగాలు బిజినేస్ పెరుగుతుంది
- ప్రతి అభివృద్ధికి ప్రజలందరు సహాకరించాలి
- పౌరసమితి, పౌర సన్మాన కమిటీ సన్మానం మర్చిపోలేనిది
- ప్రజల ప్రేమానుభందాలను మర్చిపోలేను
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఖమ్మం నగరంలో భారీ ప్రదర్శన.. గజమాలతో సత్కారం
- పౌరసన్మాన కమిటీ ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా సన్మానం

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 18(విజయంన్యూస్):** ఖమ్మం నగరం సమగ్రాభివృద్దే తన లక్ష్యమని, అందు కోసం ఎంతటి దూరం అయిన వెళ్లేందుకు, ఎన్నిగంటలైనా పని చేసేందుకు సిద్దంగా ఉన్నానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరంను మరింతగా అభివృద్ధి చేసేందుకు తన వంతు క్రుషి చేస్తున్నాని మంత్రి పువ్వడ అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం పౌరసన్మాన కమిటీ, పౌర సమితి ఆధ్వర్యంలో రాజకీయేతర పక్షాలైన

- మిగతా 2లో

ఒకరు ఖమ్మంకు ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత.. మరోకరు రాజ్యసభ సభ్యుడు.. ప్రభుత్వంలో పెద్దలకు అత్యంత సన్నిహితుడు.. ఇంకోకరు ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు.. ముగ్గురు ప్రభుత్వ ప్రతినిధులే.. కానీ ఓ ప్రాంతంలో ఆ ముగ్గురికి అవమానం జరిగింది.. అంతాఇంతా కాదు.. వారే ఆగ్రహం వ్యక్తం చేసే అంతగా మండింది వారికి.. దీంతో ఉద్యోగం చేయండి...ఊడిగం కాదు అంటూ మండిపడిన పరిస్థితి ఏర్పడింది.. ఇంతకు ఆ ముగ్గురికి ఏం అవమానం జరిగింది.. వారేందుకు ఇంతగా రియాక్ట్ అయ్యి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. అసలు కథేంటో చూద్దాం పదండి..

## ఇద్దరు ఎంపీలకు, ఎమ్మెల్సీకి
# అవమానం

- ఉద్యోగం చేయండి..ఊడిగం చేయొద్దని మండిపడిన తాతామధు
- అధికారులతీరుపై ఆగ్రహం
- అసలేం జరిగిందంటే..?

**కూసుమంచి, సెప్టెంబర్ 18 (విజయంన్యూస్):** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయంలో తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న ఉచిత చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో పాటు, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి,



ఎమ్మెల్సీ తాతామధుసూదన్, పల్లా రాజేశ్వరర్ రెడ్డి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిలను మత్స్య శాఖాధికారులు ఆహ్వానించారు. అయితే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- మిగతా 3లో



## పామాయిల్ రైతుల
# సమస్యలు పరిష్కరిస్తా

- రైతులకు ఎంపీ నామ స్పష్టీకరణ
- ఎంపిని కలిసి వినతిపత్రం అందజేసిన పామాయిల్ రైతులు

**ఖమ్మం, సెప్టెంబర్ 18(విజయంన్యూస్):** రైతుల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధమ కర్తవ్యమని, పామాయిల్ రైతులను అన్ని విధాలా అదుకునేందుకు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

- మిగతా 3లో

# ఖమ్మం నగర అభివృద్దే నా లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ,పౌర ,స్వచ్ఛంద ,కుల ,వృత్తి ,వ్యాపార , ఉద్యోగ ,ఉపాధ్యాయ,కార్మిక ,కర్షక సంఘాలు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు పౌరసన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, సూపర్ సక్సెస్ అయ్యింది. ముందుగా ఖమ్మం త్రీటౌన్ గాంధీచౌక్ ప్రాంతంలోని వర్తకసంఘం కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఘనంగా సన్మానం చేసి అక్కడ నుంచి భారీ ర్యాలీగా సప్తపది పంక్షన్ హాల్ కు బయలుదేరి వెళ్లారు. అనంతరం ఆ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పౌరసన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నేను ఖమ్మంనియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గెలిచిన మొదటి ఏడాదిలోనే అద్భుతమైన అభివద్ది పనులు తీసుకొచ్చి ఖమ్మం రూపురేఖలు మార్చేందుకు ప్రయత్నం చేశానని అన్నారు. అనంతరం రెండవ ప్రభుత్వం హాయంలో సీఎం కేసీఆర్ నాకు తన మంత్రి వర్గంలో చోటు కల్పించారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రిగా మూడేళ్ళు పూర్తి చేసుకున్నానని, ఈ మూడేళ్ల కాలంలో ఖమ్మం నగరం అభివద్ది ఏంటో ప్రజలందందరికి తెలుసని అన్నారు. ఐటీ హబ్, లకారం ట్యాంక్ బండ్, గోళ్లపాడు చానల్, 4000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటింటికి ప్రభుత్వసంక్షేమ పథకాలు ప్రతి వీధిలో రహదారులు, ప్రతి డివిజన్ అభివద్దికి క్రుషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కచ్చితంగా మరింతగా ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హైదరాబాద్ సిటి తరువాత ఖమ్మం సిటి అనే విధంగా డెవలఫ్ చేసేందుకు సిద్దంగా ఉన్నానని, ప్రజలందరు అందుకు సహాకరించి ఆశీర్వదించాలని సూచించారు. మరో ఐదేళ్లలో ఖమ్మం నగరం హైదరబాద్ ను తలపిస్తుందన్నారు. ఇప్పటికే ప్యాక్టరీలు, షాపింగ్ మాల్స్ వచ్చాయని అన్నారు. ఖమ్మం నగరం వ్యాపార కేంద్రంగా మారిందన్నారు. అందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దీవెనలు ఉండటం వల్లనే సాధ్యమైందన్నారు. మరింత అభివద్ది చేస్తానని తెలిపారు.

### ఘనంగా సన్మానం

ఖమ్మం నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివద్ది చేస్తున్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను గుర్తిస్తూ పౌరసమితి, పౌర సన్మాన కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గాంధీచౌక్ లో గజమాలతో సన్మానించిన సంఘాల నాయకులు, ప్రజలు, సప్తపది పంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌర సన్మాన ఆహ్వాన కమిటీ బాధ్యులు ఎస్ కె అఫ్జల్ హాసన్, పులిపాటి ప్రసాద్, చిన్ని కృష్ణారావు, కొప్పు నరేష్, గుడవర్తి శ్రీనివాస్, పొన్నం వెంకటేశ్వర్లు, కె. ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, సాగర్, రాజేష్, అకీమ్, అమరగాని వెంకన్న, మధు,గుమ్మడి శ్రీనివాస్ తదితరులు హాజరైయ్యారు.

### సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : మంత్రి

నాపై అభిమానం తో పౌర సన్మానం లో పాల్గొన్న రాజకీయేతర పక్షాలైన ప్రజా, పౌర, స్వచ్ఛంద, కుల, వృత్తి, వ్యాపార ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు వారి కార్యవర్గానికి పేరు పేరున నా హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. మీప్రేమాభిమానాలజల్లులో తడిసి ముద్దయ్యాను, మీరు నాపై చూపిన ఈ అభిమానం నాలో మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. మీరు ఇచ్చిన ఈ సహకారం తో భవిష్యత్తులో మీ అంచనాలకు తగ్గకుండా పనిచేస్తానని మీ ప్రేమాభిమానాలు మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగె కొనసాగించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. అలాగే పౌర సన్మానాన్ని ఘనంగా నిర్వహించుటకు సహకారం అందించిన ప్రజాసంఘాలఆహ్వాన కమిటీ కి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# అంబరాన్నంటిన సంబురం




(మొదటి పేజీ తరువాయి)

మంది జనం సందోహం నడుమ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యింది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైకృతా వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన 'ఖమ్మం సంబురం' కార్యక్రమం అద్భుతంగా జరిగింది. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ఆదివారం 'ఖమ్మం



సంబురం' పేరుతో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యువతియువకులు సంస్కృతి, సంప్రధాయంలో భరతనాట్యం, కూచపూడి తదితర నాట్యాలను వేసి అలరించారు.

### నవ్వినవ్వి కడుపుబ్బిన హైపర్ అతి పంచులు

ఖమ్మంలో జరిగిన ఖమ్మం సంబరాలకు జబర్ధస్త్ ఫేమ్ హైపర్ అది, ఆయన టీమ్ సభ్యులు హాజరైయ్యారు. అది ప్రారంభం నుంచే పంచులు వేస్తూ అద్భుతమైన కామెడితో అకట్టుకున్నాడు. హైపర్ అది పంచులతో కార్యక్రమానికి వచ్చిన జనం నవ్వినవ్వి కడుపుబ్బిపోయిందంటే నమ్మండి. అలా పంచులపై పంచులతో హైపర్ అది జనాల నుంచి నవ్వుల పువ్వులు కురిపించారు.

### అకట్టుకున్న పాటలు

ఖమ్మం సంబరాలకు ముఖ్యఅతిథులుగా వచ్చిన సింగర్ సింహ అండ్ టీమ్ సభ్యులు అద్భుతంగా పాటలను పాడి అకట్టుకున్నారు. జాతీయ గీతాలు, సినిమా పాటలతో అద్భుతంగా అకట్టుకున్నారు. సింహ పాడే పాటలకు



జనం ఊర్రూతలు ఊగి డ్యాన్స్ లు వేశారు. వారి పాటలకు మంత్రముగ్దులైన కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ డ్యాన్స్ లు చేసి అలరించారు.యువతి యువకులు వారికి అడుగులో అడుగులు వేస్తూ ఈలలు వేస్తూ గోల చేస్తూ అలరించారు. దీంతో ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియం ఆటపాటలతో మారుమోగింది. అనంతరం పలువురు స్వాతంత్ర సమరయోదులను, ప్రముఖులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్ ఘనంగా సన్మానించారు.






VTV Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్

## మత్స్యకారులకు వరం ప్రభుత్వ పథకం

### పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే కందాళ

**కూసుమంచి, సెప్టెంబర్ 18(విజయంన్యూస్):** రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులను, బేస్తవారిని అర్థికంగా అదుకోవాలని, వారికి ఆసరగా ఉండాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ పథకం



మత్స్యకారులకు, బేస్తవారికి ఎంతో మేలు చేస్తుందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయంలో తెలంగాణ ప్రభుత్వం పంపిణి చేస్తున్న ఉచితంగా చేపపిల్లలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు చేప పిల్లలను జలాశయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల కోసం ప్రభుత్వం ఎన్నో అవకాశాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఇటీవలే రాష్ట్రంలోనే ఎక్కడ లేని మత్స్య పాలటెక్నిక్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కళాశాల వల్ల మత్స్యకారుల పిల్లలందరు చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే చక్కటి అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడవల్లి మంగమ్మ, ఎంపీటీసీ శీలం నాగమణి, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మవీరారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలక్రిష్ణారెడ్డి, రైతు సమతి కోఆర్డీనేటర్ బానోతు రాంకుమార్ నాయక్, కల్లూరిగూడెం సోసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, మత్స్యశాఖ ఏడీ ఆంజనేయశర్మ, ఎఫ్ డీవో బుచ్చిబాబు తదితరులు హాజరైయ్యారు.

# ఇద్దరు ఎంపీలకు, ఎమ్మెల్సీకి అవమానం

(మొదటి పేజీ తరువాయి)

వేరే పర్యటనలో ఉండటం వల్ల ఆయన రాలేకపోయారు. ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ హాజరైయ్యారు. అయితే పాలేరు జలాశయం వద్దకు వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్సీకి అధికారులు షాక్ ఇచ్చారు.. వారు కూడా ఊహించని షాక్ ఇచ్చారు.

**ఏంటంటే..?**

అతిథులు కార్యక్రమానికి వస్తున్నప్పుడు కచ్చితంగా వారి పోటోలతో ప్లెక్సీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులు కచ్చితంగా ఆ బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది.. ఇది సాధారణ డ్యూటీ మాత్రమే.. వారిని గౌరవించుకోవడం అని కూడా అంటారు. కానీ పాలేరు జలాశయంలో ఉచిత చేపపిల్లల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మత్స్యశాఖాధికారులు మాత్రం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్లెక్సిలు మాత్రమే ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్సీ ఆ ప్లెక్సీలను చూసి ఆగ్రహించారు. ప్లెక్సీలు కట్టలేదని జిల్లా మత్స్య శాఖ అధికారిపై టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీసర్లు ఆఫీసర్ల మాదిరిగా ఉండాలని, పనికిమాలిన పనులు చేయొద్దని, ఎవరికో ఊడిగం చేయడానికి ఉండొద్దని ఘాటుగా హెచ్చరించారు. ఓన్లీ ఎమ్మెల్యేకు, మంత్రికే ఎందుకు ప్లెక్సీలు కట్టారు మిగతా వాళ్లకు ఎందుకు కట్టలేదు.. ఉద్యోగం చేయండి... ఎవరికీ ఊడిగం చేయెద్దు... మాకు లేని ప్లెక్సీలు మిగతావాళ్ళ కెందుకు...ఎమ్మెల్యే మంత్రికే ఫెక్సీలెందుకు... అలా చేయమని ప్రభుత్వం చెప్పిందా... మాట్లాడనా మీ కమీషనర్ తో.. చేయండి కార్యక్రమం ఎలా చేస్తారో చూస్తామంటూ ఖమ్మం జిల్లా మత్స్యసహాకార అధికారిపై విరుచుక పడ్డారు ఎమ్మెల్సీ తాతా మధు... పాలేరు జలాశయంలో చేపపిల్లల విడుదల కార్యక్రమానికి వచ్చిన ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. దీంతో అక్కడున్నవారంతా షాక్‌కు గుర్రైయ్యరు.

**ప్లెక్సిలో సర్పంచ్, ఎంపీటీసీ పోటోలేవి..? ప్రశ్నించిన ఎంపీపీ**

పాలేరు జలాశయంలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్ పోటోలు లేకుండా ప్లేక్సిలను ఏర్పాటు చేయడం పై కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజీపైన ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ పోటోలు లేకపోవడంపై ఆయన సంబంధిత అధికారులను ప్రశ్నించారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

**ఉద్యోగికి కరోనా రావడం వల్ల జరిగిన తప్పిదం : ఏడీ ఆంజనేయశర్మ**

కూసుమంచి మండలంలో పనిచేసే మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ ప్లేక్సీలను ప్రింట్ చేయించారని, అయితే ఆయనకు ఈ రోజు కరోనా పాజిటీవ్ రావడం, అలాగే ఆఫీస్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సెలవు పెట్టడం వల్ల ప్లెక్సిలు సరైన సమయంలో రాలేకపోయాయని, అందుకే తప్పు జరిగిందని, అందుకు గాను ప్రజాప్రతినిధులందరు గమనించి అర్థం చేసుకుంటారని మత్స్యశాఖ ఏడీ అంజనేయశర్మ కోరారు. ఏ ఒక్కర్ని బాధపెట్టేందుకు ఈ పని చేయలేదని, తప్పు మరోసారి జరగకుండా చూసుకుంటామని అందరు అర్థం చసుకుంటారని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని ఎంపీ స్వగృహంలో అశ్వారావుపేట, దమ్మపేట, నత్తుపల్లి ప్రాంతాలకు చెందిన పామాయిల్ సాగు రైతులు ఎంపీ నామను కలసి, సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి నామ మాట్లాడుతూ తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సత్వరమే సీఎం కేసీఆర్ కు తెలియజేసి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు.

కొన్ని అంశాలు కేంద్రం పరిధిలో ఉన్నందున వాటి విషయంలో ఏమి చేయాలన్న దానిపై సంబంధిత మంత్రితో మాట్లాడతానని అన్నారు. పామాయిల్ సాగును కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రైతులకు కూడా ఎన్నో ప్రోత్సాహకాలను కూడా ఇస్తూ రైతులను అదుకుంటున్నారని పేర్కొన్నారు. అయితే గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు.

ప్రపంచ మార్కెట్లో వస్తున్న ఒడిదుడుకులు వల్ల సరైన మద్దతు ధర లభించడం లేదని ఈ సందర్భంగా రైతులు ఎంపీ దృష్టికి తీసుకెళ్ళారు. ఖచ్చితమైన మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ప్రపంచ మార్కెట్లో హెచ్చుతగ్గులు వల్ల మద్దతు ధర లభించక నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఖచ్చితమైన రీతిలో టన్నుకు రూ.15 వేల నుంచి 20 వేల మధ్య మద్దతు ధర లభించేలా కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని రైతులు ఎంపీని కోరారు.

ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వెసులుపాటు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. కానీ మద్దతు ధర విషయంలోనే కేంద్రం వల్ల ఇబ్బందిపడుతున్నామని అన్నారు. కనీస మద్దతు ధర ఫిక్స్ చేస్తే రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, లేకుంటే ఇబ్బందులు తప్పవని రైతులు ఎంపీకి వివరించారు. ఇంఫోర్ట్ డ్యూటీ 48 శాతం ఉండడంతో కనీస మద్దతు ధర లభించడం లేదని తెలిపారు. ఇంపోర్ట్ డ్యూటీ పెంచినట్లయితే కనీస మద్దతు ధర విషయంలో న్యాయం జరుగుతుందని, ఈ విషయమై దృష్టి పెట్టాలని రైతులు ఎంపీకి వివరించారు. ఎంపీని కలిసిన వారిలో తెలంగాణ పామాయిల్ రైతు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్లపాటి ప్రసాద్, నాయకులు పూర్ణచంద్రారెడ్డి, జేవీ రమణరావు, కాసాని చంద్రమోహన్, తలశిల ప్రసాద్, చిన్నంశెట్టి సత్యనారాయణ. మాటూరి మోహన్, అంకత ఉమామహేశ్వరరావు, తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి దొడ్డాకుల రాజేశ్వరరావు తదితరులతో పాటు రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు.






# మృతుల కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం, సెప్టెంబర్ 18(విజయంన్యూస్):** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలసి ఖమ్మం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.



ఖమ్మం కరుణగిరిలోని వైరా ఎమ్మెల్యే రాములునాయక్ అల్లుడు. జూపల్లి ప్రదీప్ కుమార్ స్వగృహానికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను నామ, వద్దిరాజు పరామర్శించారు. ఎమ్మెల్యే అల్లుడు ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ భౌతిక దేహాన్ని సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాములునాయక్ ను , వారి కుటుంబ సభ్యులను కలసి మాట్లాడి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రదీప్ కుమార్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నామ , వద్దిరాజు ఆకాంక్షించారు. మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపల గ్రామం వెళ్లి చంచు సబిత కుటుంబాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డితో కలసి పరామర్శించారు.సబిత చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. అక్కడి నుంచి బల్లేపల్లి వెళ్ళి ఇటీవల మృతి చెందిన మట్టా వెంకట్రావ్ కుటుంబాన్ని, ఖమ్మం 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోస్ లీనా కుటుంబాన్ని నామ పరామర్శించారు. కార్పొరేటర్ భర్త సల్మాన్ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన



సంగతి విదితమే. కాగా . ఖమ్మం ముస్తఫానగర్ లో ఇటీవల మృతి చెందిన పల్లా శాంతమ్మ కుటుంబ సభ్యులైన పల్లా రాజశేఖర్ తదితరులను ఎంపీ నామ పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ, తాతా మధుసూధన్, రైతు బంధు జిల్లా సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు,సుడా డైరెక్టర్ కిరణ్, కిషోర్ ,క్రైస్తవ సంఘ పెద్దలు ప్రభాకర్, రమేష్, తదితరులతో పాటు నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రాజేశ్, కృష్ణప్రసాద్, భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి

## భద్రాద్రి బ్యాంక్ రజితోత్సవ వేడుకల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 18:** భద్రాద్రి బ్యాంక్ సేవలను మరింత స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేసి, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించాలని టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు యాజమాన్యాన్ని కోరారు. బ్యాంక్ రజి




తోత్సవాలను పురస్కరించుకుని ఖమ్మంలోని వానవీ కళ్యాణమండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నామ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 శాఖలు ఏర్పాటు చేయడం ఎంతో అభి నందనీయమన్నారు. ఇంకా సేవలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత అభివృద్ధిని సాధించిందంటే యాజమాన్యం మెరుగైన సేవలు, కృషి వల్లనే సాధ్యమైందన్నారు. మిగతా బ్యాంకులతో పోటీ పడి, ఉత్తమ సేవలు అందించాలన్నారు. శాఖలు పెరుగుతున్న కొద్దీ యాజ మాన్యంపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. రానున్న కాలంలో బ్యాంక్ మరింత అభివృద్ధిని సాధించాలని నామ ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా మరిన్ని శాఖలు ఏర్పాటు చేయడం ద్వారా సేవలు విస్తరించాలన్నారు. ఈ సందర్భంగా నామను బ్యాంక్ యాజమాన్యం శాలువాతో సన్మానించింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, బ్యాంక్ ఛైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వైస్ ఛైర్మన్లు నన్నె ఉదయ్ ప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వరరావు, సీఈఓ ముక్కమాల వెంకట కామేశ్వరరావు, డైరెక్టర్లు పిచ్చయ్య, సంతోష్ కుమార్, రేఖల భాస్కర్, రాజారావు తదితర డైరెక్టర్లతో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రాజేశ్, కృష్ణప్రసాద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమాజం సిఎంకు రుణపడి ఉంటుంది..

## టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్...

**మణుగూరు, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** మణుగూరు మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆదివారం నాడు సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఎంతో గిరిజన సమాజం ఆయనకు ఎంతో రుణపడి ఉంటుందనీ, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ అన్నారు.రిజర్వేషన్ పెంపుపై ప్రకటన చేసినందుకు యావత్ తెలంగాణ ఆదివాసి గిరిజన తరపున సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో ఉన్న గిరిజనలు మొత్తం సీఎం కేసీఆర్ ఎంతో రుణపడి ఉంటామని, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడంతో పాటు రిజర్వేషన్ 10% ఇవ్వడం విద్యార్థులు ఉద్యోగర్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందనీ అభినందించారు. ఇవాళ విద్యా ఉద్యోగాలకు రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందనీ, రిజర్వేషన్ నిర్ణయం పై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ తో రాష్ట్రంలో ఉన్న గిరిజనులు మరింత బలోపేతం అవుతారనీ, కేంద్ర ప్రభుత్వానికి రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపినప్పటికీ పరిష్కారం కాని సమస్యలు సీఎం కేసీఆర్ ఒక మాటతో కలను సహకారం చేయబోతున్నారు అన్నారు. అన్ని వర్గాల సమదృష్టితో చూస్తున్నా రాష్ట్ర సర్కార్ మరో ముందడుగు వేసి రిజర్వేషన్ల విషయంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ, హైదరాబాదులోని గిరిజన భవనం ప్రారంభ ఉత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ప్రకటించడం సంతోషకరమన్నారు. గిరిజన బంధు కూడా త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించడం కూడా సంతోష మన్నారు.



# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం 50వేల రూపాయలు అందజేత

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలం మొహరంపల్లి బంజర గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర జిల్లా మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్లు.ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రవేశపెట్టిన శాశ్వత నిబంధన జిల్లా ఆర్థిక సహాయం అధ్యక్షుడు పంపన రమేష్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల శాశ్వత సభ్యులు కీర్తిశేషులు బిజ్జం కృష్ణారెడ్డి కుటుంబానికి 30 వేల రూపాయలు, బూర్గం పహాడ్ మండలం అసోసియేషన్ నుండి 10000 రూపాయలు, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం నుండి 10000 రూపాయలు మొత్తం 50 వేల రూపాయలు అందజేసాము. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ జిల్లా అధ్యక్షులు శ్రీనాథరాజు వెంకటపతి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి బాలకృష్ణ, జిల్లా కోశాధికారి ఇజ్జాడ మోహన్ జోగారావు, జిల్లా కన్వీనర్ పామర్తి శోభన్ బాబు, పాల్వంచ మండల కోశాధికారి గంగిశెట్టి నరసింహారావు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పంపన రమేష్ ప్రధాన కార్యదర్శి ఆవుల రమణారెడ్డి కోశాధికారి రవి ఉపాధ్యక్షులు కోటిరెడ్డి శేషగిరి రాంగోపాల్ రెడ్డి నాగరాజు, మండల సభ్యులు పాల్గొన్నారు.

# కొడకంటి శేషయ్యకు ఘననివాళి అర్పించిన మట్టా దయానంద్

## చరవాణి ద్వారా పరామర్శించిన పొంగులేటి

**కల్లూరు సెప్టెంబర్ 18(విజయం న్యూస్):** కల్లూరు మండల పరిధి చెన్నూరు గామానికి చెందిన కొడకంటి శేషయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాసం చెన్నూరు గ్రామంలో తుదిశ్వాస విడిచారని తన కుమారుడు టి.ఆర్.ఎస్ నాయకులు కెవిఆర్ తెలిపారు.విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,చరవా ణి ద్వారా సానుభూతిని తెలియజేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మట్టా దయానంద్ కెవిఆర్







నివాసం చెన్నూరు వెళ్లి తన తండ్రీ శేషయ్య బౌతికకాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జరిగిన విషాద సంఘటన క్షుణ్ణంగా అడిగితెలుసుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలిగించారు. కార్యక్రమంలో మట్టా అభిమానులు,కెవిఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరైనారు.

# తిమ్మిడి చిన్న ఉపేందర్‌కు ఘన నివాళి

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి హనుమంతరావు అన్న కుమారుడు ఉపేందర్, కు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం నివాళి అర్పించారు ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ కుటుంబానికి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, మహేష్, బచ్చొడు కాంగ్రెస్ నాయకులు వెంకట్ రమణ, చిన్ననాటి గురువులు బాలిన వెంకటరెడ్డి, భార్గవి, రావుల నాగేశ్వరరావు, కులకాని సత్తిరెడ్డి, రాథోడ్ మంచా నాయక్, అంగిరేకుల లింగయ్య, ఎన్నబోయిన రమేష్, తిమ్మిడి రవి, మురళీకృష్ణ, జీలకర నరసయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి మృతి చెందిన కుటుంబాలను ఓదార్చి, శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు రూరల్ సెప్టెంబరు18(విజయం న్యూస్):** కల్లూరు మండలం,బత్తులపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థులు శీలం శ్రీనివాస రెడ్డి (బ్రహ్మారెడ్డి)(19), కూరాకుల పవన్ కుమార్(19) లు ద్విచక్రవాహనంపై వెళ్తూ అదుపుతప్పి సాగర్ కాలువలో పడి మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,వారి నివాస గృహాలకు వెళ్లి శ్రీనివాస రెడ్డి, పవన ల భౌతిక కాయల్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.ఘటన అత్యంత దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.మృతి పట్ల తీవ్ర సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, రై. స.స జిల్లా కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, సర్పంచ్ శీలం సత్య నారాయణ రెడ్డి, కొర్రా నరసింహారావు, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామ కృష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం,నాయకులు కిరణ్, తల్లపురెడ్డి పుల్లారెడ్డి, తల్లపురెడ్డి వెంకటరెడ్డి, నాయకులు బొగ్గుల రామిరెడ్డి, అయులూరి నాగిరెడ్డి, తల్లపురెడ్డి చిన్నవెంకటరెడ్డి, జంగా పెద్ద పిచ్చిరెడ్డి, చిన్నపిచ్చిరెడ్డి,మంచాల కృష్ణ,గోళ్ళ రామకోటయ్య మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం

### టిఎస్‌టిటిఎఫ్ మండల అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక్

**కారేపల్లి సెప్టెంబర్18 (విజయం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలో ఆది వారం టిఎస్‌టిటిఎఫ్ కారేపల్లి మండల అధ్యక్షుడు అజ్మీర వీరన్న మాట్లాడుతూ, శనివారం హైదరాబాద్ లో సేవాలాల్ బంజారా భవనం ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని వారంలో జీవో కూడా విడుదల చేస్తామని ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో సుమారు 22 కోట్లతో బంజారా భవనం నిర్మించడం పట్ల కూడా సీఎం కెసిఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీలో 100% రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టులో ఉన్న రివ్యూ పిటిషన్ను త్వరగా తీర్పు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి శ్యామలాల్, ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంగ్య నాయక్ పాపా లాల్, సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి రమేష్, కిషన్ నాయక్, రాంబాబు, నరేష్, దేవ్ సింగ్, లక్పతి, జగన్, మంగీలాల్ తదితరులు హర్షం ప్రకటించారు.



## ప్రకృతి హరిత దీక్ష భావితరాల రక్ష

### - సింగరేణి జిఎం ఆనందరావు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘ(టి వి పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు, వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సతీష్ గుండపునేని ఆదివారం ప్రకృతి హరిత దీక్షలో భాగంగా ఆరవ రోజు సింగరేణి జిఎం ఆనందరావు సమక్షంలో రామచంద్ర కాలేజ్ ప్రాంగణంలో మొక్క నాటారు. ప్రకృతి ప్రేమికుడు సింగరేణి



ఉద్యోగి కొట్టూరి రాజశేఖర్ నుండి తీసుకున్న ఈ దీక్షలో ప్రతిరోజు ఒక మొక్క నాటుతూ ప్రకృతి సేవ చేయనున్నట్టు సతీష్ గుండపనేని తెలిపారు. సింగరేణి జిఎం ఆనందరావు మాట్లాడుతూ వైకల్యం కంటే సంకల్పం చాలా గొప్పదని ఒక గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతున్న సతీష్ ను అభినందించారు అదే విధంగా హరిత దీక్ష అనేది ఒక గొప్ప కార్యక్రమమని హరిత దీక్ష భావితరాలకు రక్షగా మారనున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగి కలవల చంద్రశేఖర్, రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో నాగరాజు ప్రమీల దంపతులు, తేజావత్ భద్రమ్మ, లగడపాటి రమేష్ చంద్, తాటి పద్మ, వినోద్, ఐకి సత్యనారాయణ, హాకీ కోచింగ్ ఇమామ్, రమేష్, సలీం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారి మేఘన అదృశ్యంపై వీడని మిస్టరీ..?

- సంచలనం రేపిన బాలిక కిడ్నాప్..
- నన్ను కిడ్నాప్ చేశారంటు ఆరోపించిన చిన్నారి మేఘన..
- హాస్టల్ వార్డెన్ సస్పెండ్, పీజీహెచ్ఎంకు షోకాజ్ నోటీస్
- ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ఎండి ప్రజా పంథా నాయకులు, పి.డి.ఎస్.యు,కుటుంబ సభ్యులు డిమాండ్



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 18(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థిని మీడియం మేఘన అదృశ్యం అయిన విషయం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారి అనూహ్యంగా రెండో రోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో అదే హాస్టల్లో పై అంతస్తు భవనం లోని ఓ గదిలో బల్ల క్రింద దొరికిన విషయం అందరికీ తెలిసిందే.పాప దొరకడం తో ఒక్కసారిగా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.చిన్నారి మేఘన వైద్య పరీక్షల అనంతరం తనని ఇంటికి తీసుకు వెళ్ళిన తల్లి,దండ్రులు వారి బంధువులు.ఈ తరుణంలో కోన్ని నమ్మలేని నిజాలు బయట పెట్టిన చిన్నారి.ఆమె స్వయంగా మాట్లాడిన విషయాన్ని రికార్డింగ్ ద్వారా గత రెండు రోజుల నుండి పలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది . ఇదే విషయమై స్వయంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో ఎన్డీ ప్రజాపంతా పార్టీ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో చిన్నారి మేఘన కోయ భాషలో మాట్లాడుతూ నన్ను నలుగురు ఎత్తుకెళ్లారని వారు నన్ను ఓ దుకాణం వద్దకు తీసుకు పోయి బిస్కెట్ ప్యాకెట్ లు కోనిచ్చి నా యొక్క నోటికి గుడ్డ కట్టి నన్ను సంచిలో వేసుకొని దూరంగా ఎటో తీసుకు పోయారు అని,తెల్లవారు జాము సమయంలో మళ్ళీ నన్ను తీసుకు వచ్చారు అని గోడ వెనుక నుండి నన్ను తీసుక వచ్చి పైన ఉన్న గదిలోని బల్లా క్రింద నెట్టి పెట్టారని ఆ నలుగురికి సహకారం అందించింది మా పాఠశాలలో పని చేసే వంట కుక్,నైట్ వాచ్ మెన్ అయిన కాంతమ్మ ఆంటీ నే అని బహటంగానే ఆరోపించింది ఆ చిన్నారి.ఇదే విషయమై పి.డి.ఎస్.యు స్టూడెంట్ యూనియన్, సి.పి.ఐ,ఎం.ఐ ప్రజా పంథా నాయకులు ఎర్రయ్య మాట్లాడుతూ చిన్నారి చెప్పిన విషయాన్ని వివరిస్తూ విద్యార్థి చిన్నారి కిడ్నాప్ చేయబడింది అని చిన్నారి మాటల ద్వారా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వంట కుక్ కాంతమ్మ సహకారంతో చిన్నారి మీడియం మేఘన నీ కిడ్నాప్ చేశారని జిల్లా యంత్రాంగం ఉలిక్కి పడడంతో చిన్నారిని మరలా తీసుకు వచ్చి పాఠశాలలో దాచిపెట్టడం జరిగిందని దీనికి ఆశ్రమ పాటశాల సిబ్బంది పాత్ర కూడా కీలకంగానే ఉంటుంది అని ఆరోపించారు.అమాయకురాలైన 3వ తరగతి విద్యార్థిని మేఘన నోరు మూసి కాళ్ళు,చేతులు కట్టేసి సంచిలో వేసుకొని వెళ్లి పక్కా ప్లాన్ తో కిడ్నాప్ చేశారని విద్యార్థిని చెబుతున్న క్రమంలో తమకు అదే అనుమానం కలుగుతుందని వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఇప్పటికే వార్డెన్ నీ ఐటిడిఏ పిఓ సస్పెండ్ చేశారని,అదే విధంగా హెచ్.ఎం నీ, వాచ్మెన్ నీ వారికి సహకారం అందించిన కాంతమ్మ నీ వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వి, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షురాలు సంధ్య, ముద్దా బిక్షం

### చిన్నారి విద్యార్థి కిడ్నాప్ విషయమై విచారిస్తున్నాం



చిన్నారి కిడ్నాప్ సంఘటనపై పాలవంచ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నామని ఎస్ఐ సంతోష్.విచారణలో భాగంగా ఆదివారం గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించి 40 నుంచి 50 మంది విద్యార్థులను సిబ్బందిని విచారించామని ఆయన తెలియజేశారు.

-ఎస్ఐ సంతోష్

జిల్లా ప్రజాపంద కార్యవర్గ సభ్యుడు, డివిజన్ కమిటీ నాయకులు,చల్మన్ నగర్ గ్రామస్తులు, తల్లిదండ్రులు వెంకటేష్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

### హాస్టల్ వార్డెన్ సస్పెండ్, పీజీహెచ్ఎంకు షోకాజ్ నోటీస్

బూర్గంపాడు మండల కేంద్రంలోని ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల విద్యార్థిని అదృశ్యమైన సంఘటనకు సంబంధించి హాస్టల్ వార్డెన్ బి సునీత ను సస్పెండ్ చేస్తూ ఐటిడిఎ పిఓ గౌతం అదేశాలు జారీ చేశారు.అలాగే ఆ పాఠశాల పిజి హెచ్ఎంఎం సామ్రాజ్యం కు షో కాస్ నోటీసు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రభుత్వ పోలీస్ స్టేషన్ రాళ్ళను అక్రమంగా తరలిస్తున్న ఉప సర్పంచ్

### "ఉపసర్పంచ్ పదవి నుండి తొలగించి శిక్షించాలి"

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలం సుబ్లేడు గ్రామంలో ఇదేచ్ఛగా తరలిస్తున్న పోలీస్ స్టేషన్ బేస్ మెట్లు రాళ్లు కొంతకాలంగా గ్రామ కంట్లం అంటూ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లు కలిసి పోలీస్ స్టేషన్ సురక్షితంగా ఉన్న ప్రహరీ గోడ కూల్చివేసి దానికి రక్షణ లేకుండా చేశారు తర్వాత ఫినిషింగ్ ల పేరుతో రాళ్ల తీగతో తూతు మంత్రంగా నిర్వహించారు కూల్చివేసిన రాళ్లను సంబంధిత సామాన్లను (చెట్ల)ను విక్రయించినట్లు గ్రామస్తుల సమాచారం ఈ మేరకు గతంలో కూసుమంచి కొండపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్లు వచ్చి పరిశీలించినట్లు సమాచారం సంబంధిత పోలీస్ శాఖ అధికారులు గ్రామం కొచ్చి స్టేషన్ లో ఉన్నటువంటి చెట్లను అమ్ముట నేరమని సంబంధిత సర్పంచికి గ్రామస్తులకు తెలియజేసినట్లు తెలియవస్తుంది





ఇలాంటి సమయంలో పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి కూల్చివేసిన బేస్ మెట్లు రాళ్ళను గ్రామ ఉపసర్పంచ్ వెంకటనారాయణ అక్రమంగా రాళ్లను రవాణా చేస్తూ తరలిస్తున్నట్టు గ్రామస్తులు పేర్కొన్నారు పోలీస్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే రాళ్లు ఎక్కడికి వెళ్లాయని విచారణ జరిపించి రాళ్లు తరలించిన వారిపై చట్టరిత్య కేసులు పెట్టి శిక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు విషయమై ఉప సర్పంచ్ వెంకట్ నారాయణ వివరణ కోరగా అది గ్రామపంచాయతీకి సంబంధించిన విషయమని మీరు ఎవరు మాట్లాడే హక్కు లేదని వివరణ ఇచ్చారు రాళ్ళను అమ్ముకుంటాం ఏమైనా చేస్తాం మీరు ఎవరు అడగటానికి అని అన్నారు పోలీస్ స్టేషన్ గోడను కూలగొట్టింది మేము అమ్ముకునే హక్కు మాకుంది నీకు సంబంధం లేదని వివరణ ఇచ్చారు.





## జూపల్లి ప్రదీప్ కుమార్ భౌతికాయాన్ని పూలమాల వేసి నివాళిలార్పించిన నాయకులు

**వైరా, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** వైరా శాసనసభ్యులు లావుడియా రాములునాయక్ అల్లుడు జూపల్లి ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళిలార్పించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయకుమార్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు టిఆర్ఎస్ లోక్ సభ పక్షానేత నామ నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రాష్ట్ర మారఫైడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఏఎంసి చైర్మన్ రత్నం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు ఎస్.కె మౌలానా, సిపిఎం వైరా నియోజకవర్గ నాయకులు భూక్యా వీరబాద్రం, మరియు టిఆర్ఎస్ పార్టీ ఐదు మండలాలకు సంబంధించిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఎంపీపీలు, జడ్పిటిసిలు ఏఎంసి చైర్మన్లు ఆత్మ చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్లు ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్‌లో జాతీయ సమైక్యత వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్, 18 (విజయం న్యూస్):** జాతీయ సమైక్య వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులు, కవులు, కళాకారులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే వనమా మరియు జిల్లా కలెక్టర్ అనుదీప్ ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ



వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, సొసైటీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘ నాయకులు, కవులు, కళాకారులు, స్వాతంత్ర సమరయోధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్

**చంద్రుగొండ సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ నిజమైన గిరిజనోద్ధానణ నాయకుడని గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి



అన్నారు. ఆదివారం రావికంపాడు పంచాయతీ లో గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి మాట్లాడుతూ పది శాతం రిజర్వేషన్లు పెంచడం ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఆయన పెంచిన రిజర్వేషన్లు బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ఆమోదం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం బాధ్యులు, ప్రజా ప్రతినిధులు బోడ రాజు, ఇస్లావత్ వెంకా, భూక్య భద్రు, బాదావత్ వెంకటేష్, తేజావత్ హరీష్, ఇస్లావత్ వెంకటేశ్వర్లు, భూక్యా లాలీ, కాకటి సుదర్శన్ , పోతురాజు వెంకటలక్ష్మి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూపతి రమేష్, భూపతి శ్రీనివాసరావు, గాలం రవి, డోజర్ శ్రీనివాసరావు, నూతలపాటి కోటేశ్వరరావు, రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొండబాల భౌతికయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాత మధు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### ముత్యాలని ఫోన్లో పరామర్శించిన ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి సెప్టెంబర్18 (విజయం న్యూస్):** కారేపల్లి మండలంలో ఆది వారం ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ తమ్ముడు కొండబాల వెంకయ్యా అనారోగ్యంతో మరణించడంతో భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్, ముత్యాల సత్యనారాయణను ఫోన్లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోత్ శకుంతల, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, యూత్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, యూత్ ప్రధాన కార్యదర్శి బానొత్ కోటి, కోఆప్షన్ సభ్యులు ఎండీ అనిఫ్, ఎంపీటీసీ ఉమ శంకర్, సర్పంచ్ మాలోత్ కిషోర్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, జిల్లా నాయకులు నర్సింగ్ శ్రీనివాస్ రావు, ఉన్నం వీరేందర్, బత్తుల శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు, తోటకూరి పిచ్చయ్య, ముత్యాల అప్పరావు, నాయకులు నాగండ్ల సీతయ్య, కరణ్ సింగ్, బాణోత్





రాందాస్, బాణోత్ మోహన్, వసంత్, మండల మీడియా కో ఆర్డనేటర్ భూక్య రాంకిషోర్ నాయక్, కార్యాలయం ఇంఛార్జి తోగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగోష బిజెపి భరోసా యాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ

**వైరా, సెప్టెంబర్ 18 ( విజయం న్యూస్):** భారతీయ జనతా పార్టీ వైరా టౌన్ కమిటీ అధ్యక్షులు ఏలే భద్రయ్య ఆధ్వర్యంలో బండి సంజయ్ పిలుపుమేరకు ప్రజాగోష బిజెపి భరోసా యాత్రలో భాగంగా రెండో రోజు



కార్యక్రమంలో స్నానాల లక్ష్మి పురం నుండి వైరా దిద్దుపూడి పల్లిపాడు సోమవారం మీదుగా మీదుగా యాత్ర కొనసాగింది ఈరోజు యాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు .వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం నికి బదులు ఏవేవో పేర్లు పెట్టి కనీసం నైజాం నవాబుల పరిపాలనలో జరిగిన అకృత్యాలు గురించి గానీ జరిగిన దామన కాండ గురించి కానీ ఒక మాట కూడా మాట్లాడకుండ ఎంఐఎం తొత్తులకు దడిసి పళ్ళుఎత్తు మాట కూడా మాట్లాడని నయా నిజం పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి శ్యాం నాయక్ .వైరా టౌన్ ఇంచార్జి నెల్లూరు కోటేశ్వరావు. జిల్లా నాయకులు బిపి నాయక్



జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా పువాళ్ల పద్మాగారు. కాట్రా నిర్మల. మనబోలు వెంకటకృష్ణ . మాదినేని సత్యనారాయణ వాంకుడోత్ శ్రీను నాయక్ ఏపూరి శ్రీను నాయక్.కొమ్ము విజయ్ కంకణాల రాంబాబు. కిన్నెర కృష్ణ దిద్దుపూ డి శ్రీనివాస్. తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ జిల్లా అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు తరపున ధన్యవాదాలు తెలియజేయడమైనది.

### భారత విప్లవాన్ని విజయవంతం చేయుటకు

# ప్రజాపంధా మార్గమే సరైనది

**- సి.పి.ఐ(ఎం.ఎల్) ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**వైరా సెప్టెంబర్ 18 ( విజయం న్యూస్):** భారతదేశంలో పెట్టుబడితో దోపిడీ వర్గాన్ని కుల ద్రోమడానికి అతివాద,మిత విధానాలను ఓడించి, విప్లవాన్ని విజయవంతం చేయుటకు ప్రజలు సరైన ప్రజాపంధా మార్గంలో పోరాడాలని, సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్లీనంలో ఆమోదించబడిన డాక్యుమెంట్లు కార్యక్రమా, విప్లవ పంధా, నిబంధనావళిలను వివరించుటకు ఆదివారం వైరా లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ నిర్వహించారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి.వై పుల్లయ్య, ఆవుల అశోక్, కె అర్జున్ రావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు . పోటు రంగారావు జనరల్ బాడిని ప్రారంభించి ప్రసంగిస్తూ, దేశంలో బిజెపి,ఆర్ఎ ఎస్ ఎస్ ప్రభుత్వం దేశ సంపదను అదాని అదానీలకు దోచి పెడుతున్నారని అదాని ప్రపంచ కుబేరులు రెండోస్థానానికి చేరినాడన్నారు. దేశం విశ్వగురువుగా అభివృద్ధి చెందిందని ఉదరగొడుతూ, 'హిందువులంతా ఒక్కటని, మతోన్మాద చర్యలకు పాల్పడుతూ, మైనారిటీలు, దళితులు, ఆదివాసులు, యితర వర్గాలను అణచివేస్తున్నదని ఆయన అన్నారు. ప్రజలకు కనీస ప్రజాస్వామిక హక్కులు లేకుండా చేస్తుందనీ, ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి, దోపిడీ వర్గాల ప్రయోజనాలను రక్షిస్తుందన్నారు. దేశ సంపద పంపిణీలో అసమానతను అమలు చేస్తుందనీ, ప్రభత్వ రంగాలను




కార్పోరేట్ వర్గాలకు కట్టబెడుతున్నారన్నారు. మేధావులు, యువత ప్రశ్నిస్తే దేశ ద్రోహం నేరంయోపి జైలులో బంధిస్తున్నరన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు నియంతృత్వ విధానాలను అనుసరించి, ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నాయని ఆయనన్నారు. నేటి పరిస్థితిలో సిపిఐ, సిపిఎలు ప్రజలకు ప్రత్యామ్నాయాన్ని అందించే స్థితిలో కమ్యూనిస్టులు విప్లవకులు ప్రస్తుత రాజకీయ ఆర్థిక సామాజిక సంస్కృతిక అంశాలను అధ్యయనం చేసి కార్మిక వర్గ నాయకత్వంలో ప్రజలను సన్నద్ధం చేయవలసిన కర్తవ్యం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేజి రామచందర్ విప్లవ పందా పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేనిపల్లి వెంకటేశ్వరరావు నిబంధన వలి పై ప్రసంగించారు ఆవుల వెంకటేశ్వర్లు, ఆర్ శివలింగం, మలీదు నాగేశ్వరరావు, శిరోమణి, మంగతారు లలిత ఝూనీ, గంటా రావు, ఎస్.కె.లాల్మియా, కె. శ్రీనివాస్ ఎ.వెంకటరెడ్డి, కె.రవి, బందెల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు10 శాతం రిజర్వేషన్లు పెంచడం చారిత్రాత్మక నిర్ణయం

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు

**చంద్రుగొండ సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ముఖ్యమంత్రి నిర్ణయించడం చారిత్రాత్మకమైన నిర్ణయమని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం టిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లోని తెలంగాణ దిమ్మె వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గిరిజనుల రిజర్వేషన్ పెంపును హర్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో ఆదరణ కరువై ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తప్పు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూసం వెంకటేశ్వర్లు, బానోత్ కుమారి, వాసం మల్లేశ్వరి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీనివాస్, గుగులోతు రమేష్, చంద్రుగొండ టౌన్ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు,చాపలమడుగు రామరాజు, మంద అనిల్, చలువది రామారావు, తదితరులు పాల్గొన్నారు...

## చాకలి ఐలమ్మపై బిజెపి వ్యాఖ్యలు సరికావు

### సిపిఎం మండల కార్యదర్శి అవులూరి రామిరెడ్డి

**చంద్రుగొండ, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** చాకలి ఐలమ్మ పై బిజెపి నాయకులు వ్యాఖ్యలు సరికావని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవులూరి




రామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటంతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకుడు ప్రకాష్ రెడ్డి చాకలి ఐలమ్మ పై, దొడ్డి కొమురయ్య పై వెహికల్ చేయడం అవి హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టే లా ఉన్నాయని ఆరోపించారు. బిజెపి మతం పేరిట ప్రజలను విడగొట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దిని వేణు, రాజా, మిరియాల మోహన్ రావు, వెంకటాచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అరుణ వర్ణంలో ఆకాశం

**ఏన్కూరు, సెప్టెంబర్ 18(విజయం న్యూస్):** అరుణ వర్ణంలో ఆకాశం దర్శనమిచ్చింది. ఆదివారం సాయంత్రం మండలంలో ఓ మోస్తారు వర్షం



కురిసింది. వర్షం వెలిసిన తర్వాత సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆకాశం ఒకసారిగా అరుణ వర్ణాన్ని సంతరించుకొని చూపరులను ఆకట్టుకుంది.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కొత్తగూడెం శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్



కళాశాల క్రీడా మైదానంలో స్పోర్ట్స్ హబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీలను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కోకో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్ లాంటి క్రీడలను ప్రతి ఒక్కరు ఆదరించాలని. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా కొత్తగూడెం లో అన్ని క్రీడల్లో నైపుణ్యం ఉన్న శిక్షకులు ఉన్నారని వారి ద్వారా శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గతంలో ఎన్నో పథకాలు సాధించారని రానున్న రోజుల్లో కూడా మరిన్ని పథకాలు తెచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పథకాలు సాధించిన వారిని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారో మనమందరం చూస్తేనే ఉన్నామని ఆ స్థాయిలో మన ప్రాంత విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీటీసీలు భద్రమ్మ, సర్పంచులు తాటి పద్మ, భూక్యా. పద్మ. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు. కౌన్సిలర్ రుక్మందర్ బండారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, సీనియర్ నాయకులు టిఆర్ఎస్ ఐకి సత్యనారాయణ, బావ్ సింగ్, నక్క మధు, క్రీడా సంఘాల ప్రతినిధులు లగడపాటి రమేష్ చంద్, హిమమ్ శ్యామ్, వాసం. రమేశ్, గుండప్పునేని సతీష్, శ్రీధర్, వాసు సదానందం, పి ఈ టి లు, కోచ్‌లు పాల్గొన్నారు.

## మనిషి మరణానంతరం నేత్రదానం చేసి వెలుగు చూపాలి

### ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, ఖమ్మం నేత్రనిధి హనుమంతరావు

**వైరా సెప్టెంబర్ 18 (విజయం న్యూస్):** మనిషి మరణాంతరం నేత్ర దానం చేసి ఇతరులకు వెలుగు చూపాలని ప్రముఖ



వైద్యులు డాక్టర్ చీకటి భారవి, ఖమ్మం నేత్ర నిధి హనుమంతరావు పిలుపు నిచ్చారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన ప్రతి నేల మూడోవ ఆదివారం వైద్య శిబిరం సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, హనుమంతరావు వైద్య శిబిరంకు హాజరైన ప్రజలకు నేత్ర దానం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి మరణాంతరం నేత్ర దానం చేయడం ద్వారా కంటి చూపు కల్పించే అవకాశం ఉంటుందని, మనిషి చనిపోయిన ఎనిమిది గంటల లోపు నేత్రదానం ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు నిరంతరం ఉచిత వైద్య సేవలు అందించడంలో బోడేపూడి వైద్య శిబిరం చేస్తున్న ఆదర్శవంతమైన కృషిని అభినందించారు. వైద్య శిబిరంలో డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లులమర్రి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. ఆదివారం వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మెహన్ రావు, మాదినేని రజనీ, కంభంపాటి సత్యనారాయణ, అనుమోలు రామారావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి, శీలం నారాయణరెడ్డి, యనమద్ది రామకృష్ణ, గూడూరు రమణారెడ్డి, జగదీష్, మందడపు నాగేశ్వరరావు, దూళ్ళిపాళ్ళా రవి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.